క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా సోమవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు కలెక్టర్ బంగ్లా, స్కాట్‌హాల్, ప్రకాశం బజార్, జెడ్పీ కార్యాలయం, రిజిస్ట్రేషన్, మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నల్లగొండ రూరల్ : మండలంలోని మేళ్ల దుప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నల్లగొండ ఎంపీపీ సుమన్, మాజీ సర్పంచ్ చింతల భిక్షంగౌడ్ ఆదివారం తెలి పారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆలకుంట్ల లచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా కోమటిరెడ్డి జాన్‌రెడ్డి, కార్యదర్శిగా పాలడుగు సైదులు, కోశాధికారిగా ఏడుకొండల్, ప్రచార కార్యదర్శిగా మనిమిద్దె కార్తీక్, సభ్యులుగా ఆలకుంట్ల వెంకన్న, నరేష్, ఇద్దయ్య, వెంకన్నలు ఎన్నికయ్యారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై ప్రచారం

చండూరు : మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షుడు పగిడి మర్రి వెంకటేశం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మేకల శ్రీనివాసులు, చంద్రమౌళి, దైద శ్రీనివాస్, కమలాకర్, రంగారెడ్డి, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పోరాట ఫలితమే గ్రూప్-2 వాయిదా

చిట్యాల : బీఎస్పీ చేసిన పోరాట ఫలితంగానే గ్రూప్–2 పోటీ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసిందని బీఎస్పీ చిట్యాల మండల అధ్యక్షుడు గ్యార శేఖర్ అన్నారు. చిట్యాలలో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఎస్పీకి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. బీఎస్పీ మండల సలహాదారుడు జిట్ట నర్సింహరాజు, పట్టణ అధ్యక్షుడు అవిరెండి ప్రశాంత్, అన్నిమల్ల సైదులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్నాటి విద్యాసాగర్ సహకారంతో కేవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారు సోమవారం నిర్వహించే వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు మాదగాని వెంకటేష్ గౌడ్, చెరుపల్లి రమేష్ నేత, మాదగాని రమాశంకర్, చెరుపల్లి కృష్ణయ్య, రమేష్ ఓ ప్రకటనలో కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం

మర్రిగూడ : మండలంలోని అజ్జిలాపురం గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ధర్మ, సంజీవ, వెంకటేష్, సాయి తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్ : మండల కేంద్రానికి చెందిన బొల్లు వెంకటేశం గుండెపోటుతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు ఆదివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా కనగల్‌కు చెందిన శివలీల కంటి చికిత్స కోసం రూ.10 వేలు అందించారు. ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతిసుధాకర్ రెడ్డి, జినుకుంట్ల జయశంకర్‌గౌడ్, గోగు యాదయ్య, రాయుడు, ఏటేల్లి సైదులు, మేరి వెంకన్న, రమేష్, ఏటేల్లి క్రాంతి ఉన్నారు.

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెదగోని బక్కయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొట్టం శ్రీనివాస్, బేత వెంకటేష్‌యాదవ్, కారింగు నరసింహ, నక్క కిరణ్‌కుమార్, సిరిపంగి శ్రీనివాస్, శ్రీనునాయక్, ఖదీర్ పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యం కావాలి

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టేందుకు అన్ని వర్గాల కార్మికులు ఐక్యం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం కోరారు. ఆదివారం మునుగోడులోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరికుప్పల ముత్యాలు, మొగుదాల వెంకటేష్, యసరాని శ్రీను, సాగర్ల మల్లేషం, యాట యాదయ్య, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు కరపత్రాలను కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్ ఆదివారం నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బలి నర్సింహారెడ్డి, యూసుఫ్, మాజీద్, నక్షత్, సతీష్ తదితరులు ఉన్నారు.

చి ‘వరి’కి అందని సాగునీరు

- జూలై 25న నీటివిడుదల
- 20 రోజులైనా చివరి భూములకు అందని నీరు
- అయోమయంలో అన్నదాతలు


శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం : జిల్లాలో మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి వానాకాలం పంటకు సాగునీటి విడుదల జరిగి 20 రోజులు గడిచినా నేటికీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. పంట సీజన్ ప్రారంభంలో ప్రాజెక్టులో సరిపడా నీరు లేకపోవడంతో నీటి విడుదల ఆలస్యమైంది. ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వలో రైతులు శ్రమదానం చేసి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చేలా పాటుపడ్డారు. దీంతో ప్రాజెక్టులోకి 10 అడుగుల నీరు వచ్చి చేరడంతో గతనెల 25న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వానాకాలం పంటకు ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేశారు. కానీ ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాల్వలతోపాటూ పంట కాలువలు పూడికలతో నిండిపోవడంతో ఆయా కాలువల్లో నీరు పారడం కష్టతరంగా మారింది.

2వేల ఎకరాలు బీళ్లుగానే..

శాలిగౌరారం ప్రాజెక్టు పరిధిలో మండలంలోని శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, రామగిరి, శాలి లింగోటం, అంబారిపేట, గురుజాల, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాల్లో 5 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా నేటికీ సాగునీరందక 2వేల ఎకరాలు బీళ్లుగానే ఉన్నాయి. ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు సాగునీటి విడుదల జరిగి నేటికి 20 రోజులు గడిచినా చివరి భూములకు సాగు నీరందకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికీ నార్లు పోసుకోకపోవడం, నీటి వసతి ఉన్నచోట నార్లు పోసుకున్నవారి నార్లు ముదిరిపోతుండడంతో రైతులు పడే మనోవేదన అంతాఇంతా కాదు. అంతే కాకుండా ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాలువలను అభివృద్ధి చేసే విషయంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. దీంతో ఏళ్ల తరబడి రైతులే సొంత ఖర్చులతో కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్నారు.

నాలుగున్నర ఎకరాలు బీడుగానే ఉంది



శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి వానాకాలం పంటకు సాగునీటి విడుదల చేసి రెండు వారాలు దాటినా నేటికీ ఆయకట్టు మధ్య ప్రాంతం భూములకే సాగు నీరందడంలేదు. ఇక ఆయకట్టు చివరికి సాగునీరందాలంటే కష్టంగానే ఉంది. నాకున్న నాలుగున్నర ఎకరాలు నేటికీ బీడుగానే ఉంది. కాల్వల్లో పూడిక పేరుకుపోయి నీరు పారడంలేదు.

– మద్ది వెంకట్‌రెడ్డి, రైతు, పావురాలగూడెం

సాగునీరందేలా చూస్తాం



ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూములకు సాగునీరందేలా చూస్తాం. ప్రాజెక్టు ప్రధాన కుడి, ఎడమ కాలువలలో పూడిక పేరుకుపోయిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. ఇప్పటికే ఆలస్యం కావడం, ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కావడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేనందున రైతులు కాలువల పూడిక తీసుకోవాలని కోరుతున్నాం.

– రాములు, ఇరిగేషన్ ఏఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలో నల్లగొండ


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలోనే నేడు నల్లగొండ అభివృద్ధిలో ముందంజలో ఉందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ ఎల్లమ్మ గుడి నుంచి బొ్రడాయి వరకు రూ. 60 లక్షలతో సీసీరోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మరో 3 నెలల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. తనను మరోసారి గెలిపిస్తే మర్రిగూడను ఊహించనివిధంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. అనంతరం మర్రిగూడకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి జేరిపోతుల అశోక్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. గుమ్మల శ్రీధర్ రెడ్డి, మోత్కూర్ శంకర్, గోవర్ధన్, మల్లేష్, బొజ్జ స్వామి, శ్రీధర్, బాలకోటి, ప్రేమ్‌కుమార్, మహేష్, గణేష్, బీజేపీ నుంచి బీపంగి వినోద్ ఆధ్వర్యంలో మల్లేష్, సైదులు, ప్రశాంత్, రఘు, మహేష్, శివమణి, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, జేరిపోతుల భాస్కర్‌గౌడ్, మల్లికార్జున రెడ్డి, బొజ్జ వెంకన్న, రాధిక , యుగేందర్‌రెడ్డి, సందినేని జనార్దన్ గౌడ్, గోవింద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఎంజీయూ(నల్లగొండ రూరల్) : సమాన పనికి సమాన వేతనం ఇప్పించడంతోపాటు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా కాకుండా మహాత్మాగాంధీ యూనివర్సిటీ నుంచి జీతాలు ఇప్పించాలని కోరుతూ యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ఆదివారం వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, హరికిషన్‌రావు, శ్రీశైలం, బీఆర్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల కల్పవృక్షం కాంగ్రెస్ పార్టీ


కూలీలతో మాట్లాడుతున్న చలమల్ల

చండూరు : బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే కల్పవృక్షం కాంగ్రెస్ పార్టీ అని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఆయన చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర ఐదోరోజు ఆదివారం మండలంలోని జోగిగూడెం, దోనిపాముల, తిమ్మారెడ్డిగూడెం, తుమ్మలపల్లి, బంగారిగడ్డ, గొల్లగూడెం, ఇడికూడ, నెర్మట గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఐదు లక్షల వరకు ఆరోగ్యశ్రీ, సొంత స్థలం ఉండి ఇల్లులేని వారికి రూ.5 లక్షల ఆర్థికసాయం, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇడికూడ గ్రామానికి యాత్ర చేరుకోగానే ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. పాల్వాయి స్రవంతి రెడ్డి స్వగ్రామంలో ముందస్తుగా ఎలాంటి గొడవ జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి గిరిబాబు, సురిగి నర్సింహ్మా గౌడ్, చెరుపల్లి సత్యనారాయణ, రావుల రమేష్, బురకల భిక్షం, వడ్డేపల్లి భాస్కర్, వంగూరి యాదయ్య, పాలకూరి రాజు, బెల్లంకొండ శేఖర్, రాజు, చొప్పరి రాజు, సీత రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాచైతన్య యాత్రకు సంఘీభావం

చండూరు(గట్టుప్పల్) : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర చండూరు మండలంలో ఐదోరోజు కొనసాగుంది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి గ్రామంలో యాత్రకు గట్టుప్పల్ కాంగ్రెస్ మండల కమిటీ సంఘీభావం తెలిపింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రావుల రమేష్, భీమగాని మల్లేశ్, ముత్తయ్య, బండారు అంజయ్య, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ


కేతేపల్లి : కొర్లపహాడ్‌లో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : సీఎం కేసీఆర్ పాలనతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కొర్లపహాడ్, ఉప్పలపహాడ్ గ్రామాల్లో రూ.40లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ఉప్పలపహాడ్‌లో వైకుంఠధామాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కొర్లపహాడ్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కె.సైదిరెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిమట వెంకన్న, నాయకులు కానుగు యాదగిరి, ఎస్.వెంకట్‌రెడ్డి, బంటు మహేందర్, సతీష్, దాసరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్ : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం ఓగోడు సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మిశ్రీనివాస్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా ఉంటుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. పార్టీలో చేరినవారిలో చిట్టిపాక సైదులు, శాతరాజు రమణ, కోనేటి యల్లమ్మ రాములు, చింత శేఖర్, చింతపల్లి జానయ్య, చిట్టిపాక రాజు, ఆవుల శివరాజు, దాసరి లక్ష్మణ్, అక్కినపల్లి అనిల్, కోనేటి రాములు, చింత సీరయ్య, పిచ్చయ్య, అంజయ్య, శ్రీనాథ్, విజయ్‌లతో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లోడె రమేష్, పల్లె బోయిన సైకిలాబ్, బాషపాక సతీష్, చెట్టుపల్లి అంజయ్య, శ్రీనివాస్, విజయ్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మినీ స్టేడియంలో సమస్యలు పరిష్కరించి, కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిల్, సాయి, ఆసిఫ్, శ్రీకాంత్, సతీష్, నవీన్, హరీష్, పరమేష్, వేణు, ప్రేమ్, సురేష్, ఫయాజ్, భాను, సోహెల్, శేఖర్ తదితరులు ఉన్నారు.

నేడు చేనేత సభ

చండూరు(గట్టుప్పల్) : చేనేత వారోత్సవాల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని గుడి మల్కాపూర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగే చేనేత సభను విజయవంతం చేయాలని చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

మునుగోడు : చేనేత వారోత్సవాల్లో భాగంగా గుడి మల్కాపూర్ సమీపంలో గల బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించే చేనేత కార్మికుల సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారని పేర్కొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం


మాట్లాడుతున్న సత్యనారాయణ

నల్లగొండ టౌన్ : ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ నాయకుడు సత్యనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షుడిగా గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మారబోయిన మధుసూదన్, కోశాధికారిగా అష్ఫాక్‌అహ్మద్, ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడిగా పులిమామిడి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగయ్య, కోశాధికారిగా కట్టా సుధాకర్‌లను ఎన్నుకున్నారు, ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, దాస్, కోటగిరి దైవాదీనం, యూసూఫ్‌బాబు, జిల్లా యాదయ్య, దోటి శ్రీనివాస్, కత్తుల యాదగిరి, కంచనపల్లి చంద్రశేఖర్, సూరారపు రాంప్రసాద్, ముచ్చర్ల విజయ్, పిట్టల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా జగాల్‌రెడ్డి

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ సుంకిరెడ్డి జగాల్‌రెడ్డి కనగల్ ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషిచేస్తానన్నారు.

నేషనల్ ఎంప్లాయిమెంట్ పాలసీ బిల్లు ప్రవేశపెట్టాలి

నల్లగొండ టౌన్ : పార్లమెంట్‌లో నేషనల్ ఎంప్లాయిమెంట్ పాలసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని దేశ్‌కి బాత్ ఫౌండేషన్ సెంట్రల్ కో ఆర్డినేటర్ సబ్రీన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక హాజ్ భవన్‌లో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడారు. రాజేందర్‌శర్మ, డా.అన్సారి, కుతుబుద్దీన్, శ్రీనివాస్, రజీయోద్దీన్, సయ్యద్ హాషం, నజీరుద్దీన్, కట్టెల శివ పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు


పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 40వ బ్రహ్మోత్సవాలు రెండో రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు హోమబలిహరణం, ధ్వజారోహణం, గరుడముద్ద, దేవతాహ్వానము కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందాల శోభారాణి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు సోమా సుధాకర్, పెండెం ఆంజనేయులు, గిద్దె అంజయ్య, ఎరుకల లక్ష్మి, జొర్రిగల శ్రీనివాస్, సిరిప్రోలు యాదగిరి, పట్టేటి పాండు, లోకసాని అనిత, పిల్లలమర్రి సునిత, గోలి మంజుల వేణుమాధవరెడ్డి, కోటగిరి రమాదేవి, మిర్యాల రమ, పద్మజ, రేపాల నిర్మల, కందగట్ల పరమేశ్వరి, పాలవరపు మంగ, భోనగిరి వెంకటేశ్వర్లు, పెండెం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి


వినతిపత్రం అందిస్తున్న భూ నిర్వాసితులు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న భూ నిర్వాసితులు ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భూ నిర్వాసితులు మాట్లాడుతూ నిర్వాసితుల్లో ఇప్పటికీ కొంతమందికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రాలేదని, పునరావాస ఇళ్ల స్థలాలు, 18 సంవత్సరాలు నిండిన యువతకు ప్యాకేజీ ఉద్యోగాలు కల్పించి 2013 చట్టం ప్రకారం ప్రాజెక్టులో మత్స్య సంపదపై నిర్వాసిత రైతులకు హక్కు కల్పించి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వల్లపుదాసు కేశవ్‌గౌడ్, తొడేటి వెంకన్న, సంకబుడ్డి శ్రీనివాస్, కొత్త రవి, ముంత నర్సింహ, ముంత రాజు, ఎరుకుల వెంకటయ్య, కడారి ఎర్రయ్య, ఎరుకల శేఖర్, ఎరుకల కిరణ్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆధ్వర్యంలో వాయినాలు

చిట్యాల : అధిక శ్రావణమాసం సందర్భంగా చిట్యాలలో పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ఆదివారం వాసవీమాత వయినాలు, కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, ఒడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత, మండల విభాగ్ అధ్యక్షురాలు పోల ధనమ్మ, పట్టణ విభాగ్ అధ్యక్షురాలు బెలిదెర్మద, బుద్ధ విమల, బోనాల పద్మ, పందిరి అర్చన, పందిరి పుష్ప, వెలుపల్లి నాగమణి, వెలుపల్లి సంధ్యపర్తి రాధ, వనపర్తి శోభ, పోలా సరిత పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత


నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : పట్టణంలోని ఎనిమిదో వార్డుకు చెందిన జిట్ట సంజీవ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి చదువుకున్న 1989–90 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు సేకరించిన రూ.10 వేలను ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే తమతో కలిసి చదువుకున్న మరో స్నేహితుడు కోసనం యాదగిరి ఇటీవల అనార్యోగానికి గురికాగా అతడికి వైద్య ఖర్చులకు రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇరుకుల్ల శ్రీనివాస్, మెండె వెంకన్న, చొల్లేటి ఓంప్రకాష్, మిట్టపల్లి కృష్ణ, సామ వెంకట్‌రెడ్డి, సిలివేరు నర్సింహ, కోనేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని లెప్రసీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం భక్తాంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా చీరలు, న్యాప్‌కిన్‌లు అందజేశారు. సిరిప్రగడ శ్రీనివాస శర్మ, రుద్రాక్షి నరసింహ, వసంత, నీరజ, నాగమణి, లక్ష్మి, శేషగిరిరావు, శ్రీనివాస్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ


బోనాలు ఎత్తుకెళ్తున్న మహిళలు

కట్టంగూర్ : మండలంలోని కల్మెర గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలు ఎత్తుకెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలు అందజేత

కట్టంగూర్ : ప్రధాని మోదీ పిలుపుమేరకు స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి జాతీయ జెండా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ముడుసు భిక్షపతి, శంకర్, గంటెకపు రాహుల్, సాయిప్రకాశ్ ఉన్నారు.

డిప్యూటీ కమిషనర్ మాతృమూర్తి మృతి

చండూరు : హైదరాబాద్‌లోని అల్వాల్ డివిజన్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య మాతృమూర్తి గాలమ్మ(70) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. వారి స్వగ్రామమైన చండూరు మండలం దోనిపాముల గ్రామంలో గాలమ్మ మృతదేహానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, కురుపాటి సుదర్శన్, పెద్దగోన్ని వెంకన్న, నారపాక శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గుట్టపై సీడ్‌బాల్స్

నల్లగొండ రూరల్ : పట్టణంలోని బ్రహ్మంగారి గుట్టపై 1200 సీడ్ బాల్స్‌ను ఆదివారం నల్లగొండ కేంద్రీయ విద్యాలయం పూర్వ విద్యార్థులు చలోజు దీక్షిత, జస్వంత్, మణికంఠలు వేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర సంఘం అధ్యక్షుడిగా సిలువేరు శేఖర్

చిట్యాల : మున్సిపాలిటీలోని శ్రీ బాలనర్సింహస్వామి కుమ్మరుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు సిలివేరు యాదగిరి అధ్యక్షతన ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సిలివేరు మారయ్య, అధ్యక్షుడిగా సిలివేరు శేఖర్, ఉపాధ్యక్షుడిగా సిలివేరు మధు, కార్యదర్శిగా సిలివేరు చంద్రయ్య, కోశాధికారిగా సిలివేరు అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా సిలివేరు సునీల్‌కుమార్, రవి, వెంకన్న, యాదయ్య, అంజయ్య, నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాలో నియోజకవర్గంలోని యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఏఆర్ నగర్ కాలనీలో ఇంటింటికీ యూత్ కాంగ్రెస్ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దాసరి రవి, నలగొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొమ్మనబోయిన జానయ్యయాదవ్, జహంగీర్ బాబా, ముజ్జు, సిద్ధార్థ, వంశీ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చిట్యాల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


మునుగోడు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 2000–01 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు ఆనాడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు గోవర్ధనాచారి, గురువారెడ్డి, జనార్దన్‌రెడ్డి, స్వరూపరాణి, రమేష్, కరుణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏళ్ల శ్రీశైలం, దగ్గుల యాదగిరి, రమేష్, లవయ్య, నరేష్, మల్లేష్ పాల్గొన్నారు.

మునుగోడు జిల్లా పరిషత్ పాఠశాలలో..

మునుగోడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994–95 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు మునుగోడులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు.